కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

● ఊరు, వాడా బాణాసంచా
డప్పులతో ఊరేగింపు

నారాయణపేట: పేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం సింగారం చౌరస్తాలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంతో నినాదాలు చేశారు.అనంతరం ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అందుకున్నారు. నారాయణపేట నుంచి ధన్వాడకు చేరుకోవడంతో అక్కడి జనం హారతులుపట్టి మా ఇంటి ఆడపడుచు గెలిచివచ్చిందమ్మా అంటూ దీవేనలు ఇచ్చి స్వాగతం పలికారు.

దామరగిద్ద: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో నిలిచి గెలిచిన చిట్టెం పర్ణికారెడ్డి విజయంతో మండల కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. స్థానిక సంజీవరాయ చౌరస్తా, గ్రామ పంచాయతీ ఆవరణలో బాణాసంచా కాల్చిస్వీట్లు పంచుకున్నారు.

ధన్వాడ: పేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా చిట్టెం పర్ణికారెడ్డి గెలుపొందడంతో ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అలాగే తన తండ్రి ఘట్‌వద్దకు చేరుకుని ఆయన సమాధిపై నివాళులర్పించారు. అనంతరం బస్‌స్టాండ్ నుంచి కాంగ్రెస్ నాయకులు ఆమెను ర్యాలీగా తీసుకువచ్చారు. గంగాదేవి ఆలయంలో పూజలు చేశారు.


ధన్వాడలో సంబరాల్లో కాంగ్రెస్‌శ్రేణులు

మరికల్: ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి పర్ణికారెడ్డి విజయం సాధించడంతో ఆదివారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. మండలంలోని ప్రధాన వీధుల గుండా భారీర్యాలీ నిర్వహించి ఇందిరాగాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చినృత్యాలు చేశారు. అనంతరం స్వీట్లను పంచుకున్నారు. కార్యక్రమంలో సూర్యమోహన్, వీరన్న, కృష్ణయ్య, రామకృష్ణ, హరిష్, హరితేజ, బాల్‌రాజ్‌గౌడ్, మొగులప్ప, రాజు, సత్యన్న పాల్గొన్నారు.

నర్వ/ మాగనూర్: నర్వ మండల కేంద్రంలో, మాగనూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, ర్యాలీ నిర్వహించి సంబరాలు నిర్వహించుకున్నారు.

ఊట్కూరు: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలుపొందడంతో మండలంలోని ఆదివారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఎల్కోటి నారాయణరెడ్డి, వెంకటేష్‌గౌడ్, కతలప్ప తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట నియోజకవర్గం ఓట్ల లెక్కింపు 20 రౌండ్లు

	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్
1	4,875	4454	53
2	4,562	502	3,868
3	5,101	587	3,242
4	4,910	689	4,343
5	5,402	401	4,933
6	3,939	554	3,278
7	5,014	411	4,171
8	4,662	531	3,681
9	5,048	734	4,063
10	2,881	1,001	4,302
11	2,963	1,267	4,151
12	3,320	873	4,404
13	4,120	1,218	4,568
14	4,337	1,092	4,269
15	5,248	615	4,155
16	3,877	806	3,184
17	3,630	1,145	3,089
18	4,562	804	3,693
19	4,458	828	4,190
20	1,086	64	461
పోస్టల్	700	206	256
	84,705	15,075	76,755


మద్దూరులో కాంగ్రెస్ సంబరాల్లో నృత్యం చేస్తున్న జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి


ఊట్కూరులో..


మాగనూర్‌లో విజయోత్సవంలో యువకులు


మాద్వార్‌లో..


మరికల్‌లో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

77 ఏళ్ల తర్వాత స్థానికుడికి పట్టం..

మక్తల్: మక్తల్ మేజర్ సర్పంచ్‌గా.. అంచెలంచెలుగా గెలుపొంది ప్రస్తుతం మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరి గెలుపొందారు. 1996 నుంచి 2001 వరకు మక్తల్ మండలం కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశారు. 2001 నుంచి 2006 సంవత్సరం వరకు మక్తల్ మేజర్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. 2014-2018 వరకు మక్తల్ జెడ్పీటీసీగా ఎన్నికయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జెడ్పీఫ్లోర్ లీడర్‌గా ఎన్నికయ్యారు. 2014 నుంచి 2018 వరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2022లో కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ పొంది మక్తల్ నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. మక్తల్ నియోజకవర్గం 1952 అసెంబ్లీగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మక్తల్ స్థానిక వ్యక్తి లేకపోవడం గమనార్హం. దాదాపు 71 ఏళ్ల నుంచి స్థానికుడికి కాకుండా బయటి వారికే మక్తల్ ప్రజలు పట్టం కట్టారు. ప్రస్తుతం మక్తల్ ప్రజలు స్థానికుడికి పట్టం కట్టారు.

74,917 ఓట్లతో విజయం

మక్తల్ నియోజకవర్గంలో 2,42,254 ఓట్లు ఉండగా.. వాకిటి శ్రీహరికి 74,286 ఓట్లు, పోస్టల్ బ్యాలెట్లు 631 పోలయ్యాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రాంమోహన్‌రెడ్డికి 57,292 ఓట్లు పోలయ్యాయి.

ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా..

మక్తల్: నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం కౌటింగ్ ముగిసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేగా గెలుపొందిన ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల రిటరిన్గ్ అధికారి మయాంక్ మిట్టల్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు.


మక్తల్‌లో విజయోత్సవ ర్యాలీలో కుటుంబ సభ్యులతో వాకిటి శ్రీహరి

ఆలయంలో ప్రత్యేక పూజలు

నియోజకవర్గం నుంచి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలుపొందగా.. ఆయన ఆదివారం కౌంటింగ్ కేంద్రం నుంచి నేరుగా మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకుని ప్రత్యేక పూజల చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వాకిటి శ్రీహరిని శాలువాతో సన్మానించారు. నారాయణపేట జెడ్పీచైర్మన్ వనజమ్మ, జెడ్పీచైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బాలకృష్ణారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాగరాజుగౌడ్, రవి కుమార్ యాదవ్ పాల్గొన్నారు.


మక్తల్‌లో సంబరాలు చేసుకుంటున్న నాయకులు

ప్రజల మధ్యనే ఉంటా..


మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి

మక్తల్: నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉండి సేవచేస్తాని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికలకౌంటింగ్ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను ఎన్నికల్లో ఓడిపోయిన ప్రజల తీర్పును గౌరవిస్తానని అన్నారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరిని ప్రత్యేకంగా అభినందించారు. తన గెలుపుకోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదలు తెలిపారు.

మక్తల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన వారికి సంబంధించి రౌండ్ల వారీగా వచ్చిన ఓట్లు..

	బీఆర్ఎస్	బీజేపీ	కాంగ్రెస్
01	2,962	2,789	3,375
02	3,325	3,123	2,623
03	3,525	2,964	1,997
04	2,460	1,732	2,949
05	2,786	1,473	3,778
06	2,634	1,676	2,505
07	3,119	2,011	3,000
08	2,855	1,498	4,439
09	3,401	1,897	3,916
10	2,719	2,537	3,747
11	2,891	1,880	4,056
12	2,179	2,075	4,070
13	2,161	1,874	4,409
14	3,209	2,130	4,462
15	2,333	2,542	3,995
16	2,440	1,828	3,515
17	2,152	3,078	3,871
18	3,145	2,273	3,969
19	2,805	2,162	4,401
20	3,026	3,056	4,125
21	1,165	632	1,084
	57392	2454	45456

కోస్గిలో..

కోస్గి: నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంపై ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. పట్టణంలో సాయంత్రం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక శివాజీ చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు చేశారు.

మద్దూరు: అసెంబ్లీ ఫలితాల నేపథ్యంలో కొడంగల్ కాంగ్రెస్ అభ్యర్థి, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గెలువడంతో మద్దూరు, కొత్తపల్లి మండలాల్లోని కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. వాడవాడల్లో భారీస్థాయిలో బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ఆడి జోష్ నింపారు.


విజయోత్సవ సంబురాల్లో కాంగ్రెస్ శ్రేణులు

ప్రజల వెంటే ఉంటా


మాట్లాడుతున్న చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: తాను ఓడినా నియోజకవర్గ ప్రజల వెంటే ఉంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషిచేశానన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తానని, అన్నివేళలా వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. తనకోసం కృషి చేసిన కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

కౌంటింగ్ కేంద్రంపరిశీలించిన కలెక్టర్

మక్తల్: ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను బృందావన్ కళాశాలలో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపు కౌంటింగ్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. మక్తల్ నియోజకవర్గంలో 284 పోలింగ్ స్టేషన్ల కౌంటింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి, బీజేపీ అభ్యర్థి జలంధర్‌రెడ్డి ఓటు వివరాలను తెలుసుకున్నారు.


ఓట్ల లెక్కింపును పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

క్లుప్తంగా

భగవద్గీత కంఠస్థ పోటీలు



మరికల్: మండల కేంద్రంలోని భారతి ఉన్నత పాఠశాల్లో ఆదివారం టీటీడీ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను చదివి వినిపించారు. ఈ పోటీలో విజయం సాధించిన అరుణ, హర్షిణి, శ్రీ వర్షిణి, పూజిత, అక్షయ, సరిత, శిరీష, చెన్నయ్యలకు నగదుతోపాటు షీల్డ్‌ను అందజేశారు. విజేతలను నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో టీటీడీ రామాచార్యులు, శ్రీరామ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, చంద్రకళ, నరేష్ పాల్గొన్నారు.

నర్వ: జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు మండల కేంద్రంలోని శ్రీ భారతి హైస్కూల్‌లో జరిగినట్లు హిందుధర్మప్రచార సమితి సభ్యుడు నరేష్ తెలిపారు. ఈ పోటీల్లో మండలానికి చెందిన శిరిష పాల్గొని వంద శ్లోకాల సంపూర్ణ భగవద్గీత పోటీల్లో ప్రథమ స్థానాన్ని సాధించిందన్నారు. ఈ పోటీల్లో 18ఏళ్ల పైన విభాగంలో ఉపాధ్యాయులు చెన్నయ్య ప్రథమ స్థానాన్ని సాధించారన్నారు. విజేతలకు టీటీడీ హిందుధర్మ ప్రచార సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఉత్తరాపల్లి రామాచారి ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులు అందించారన్నారు. కార్యక్రమానికి ఉత్తరాపల్లి రామచారి ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు.

ఉత్సాహంగా ఎస్‌జీఎఫ్ ఎంపికలు


ఎంపికల్లో పాల్గొన్న కరాటే విద్యార్థులు

మహబూబ్‌నగర్ క్రీడలు: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఉమ్మడి జిల్లా విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించాలని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి రమేశ్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో కరాటే మాస్టర్ ఎస్‌కే.మోసీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉమ్మడి జిల్లా అండర్-14, అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కరాటే ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ కరాటే పోటీల్లో రాణించాలని కోరారు. నేడు (సోమవారం) నల్గొండ జిల్లాలో రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే పోటీలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సహాయ కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిరంజన్‌రావు, కరాటే మాస్టర్లు అమ్రేష్, రవి, కృష్ణ, మోసిన్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించాలి

మహబూబ్‌నగర్ క్రీడలు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన అథ్లెటిక్స్ పోటీల్లో క్రీడాకారులు పతకాలు సాధించాలని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి రమేశ్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో ఆదివారం ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగం అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. ఎంపికలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 150 మంది బాల, బాలికలు హాజరయ్యారు. వీరికి వివిధ అథ్లెటిక్స్ అంశాల్లో ఎంపికలు నిర్వహించారు. రమేశ్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబరచాలని కోరారు. కార్యక్రమంలో పెటాటీఎస్ జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్‌గౌడ్, వేణుగోపాల్, పరశురాం, బాల్‌రాజు, ఆనంద్‌కుమార్, రమణ, నిరంజన్‌రావు, శ్రీనివాసులు, అంజనమ్మ, ప్రసన్న, శ్రీను, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేశ్‌బాబు

గుంతలమయంగా రోడ్డు

మరికల్: మండలంలోని కన్మనూర్, ఆత్మకూర్, వెంకటాపూర్, తీలేర్, మాధవరం, పల్లెగడ్డ గ్రామాల మీదుగా వెళ్లే రోడ్లు గుంతలుగా ఏర్పడటంతో రాత్రి సమయంలో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు గ్రామస్తులు, వాహనదారులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. భారీ వాహనాలకు ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీకి తరలిన మహిళా జట్టు



మహబూబ్‌నగర్ క్రీడలు: నిజామాబాద్ జిల్లా బుసాపూర్‌లో సోమవారం నుంచి జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా కబడ్డీ టోర్నీకి జిల్లా జట్టు ఆదివారం తరలివెళ్లింది. జట్టును జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్ అభినందించారు. రాష్ట్రస్థాయి టోర్నీలో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీలు బాల్‌రాజు, రాజవర్ధన్‌రెడ్డి, మల్లేష్, శివాణి పాల్గొన్నారు.

వీహెచ్‌పీ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో ఆదివారం జిల్లాస్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ ప్రతినిధులు మాట్లాడుతూ ఐదు విభాగాల్లో జిల్లాస్థాయి భగవద్గీత శ్లోకకంఠస్థ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు ఈనెల 17న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, కార్యదక్షులు బుచ్చారెడ్డి, కార్యదర్శి లక్ష్మీ నారాయణ, కోశాధికారి శ్రీధర్‌బాబు, సురేష్‌బాబు, రాచాల జనార్దన్, ప్రాణేష్, శ్రీకాంత్, హన్మంతు, సింధుజ ప్రతినిధులు పాల్గొన్నారు.

కురుమూర్తిలో భక్తజన సందోహం


కురుమూర్తి స్వామిని దర్శించుకుంటున్న భక్తులు


కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న గాజుల దుకాణం

● వైభవంగా జాతర ఉత్సవాలు
● మార్మోగిన గోవింద నామస్మరణ

చిన్నచింతకుంట: కురుమూర్తిస్వామి జాతర ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ముందుగా కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి క్యూకట్టారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణ మార్మోగింది. ఆలయ అర్చకులు స్వామి వారికి సుప్రభాత సేవతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శనం కల్పించారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర మైదానంలోని దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రంగులరాట్నాలు, బోటింగ్, హంస వాహనం, బెలూన్ షూటింగ్‌లతో పలువురు సరదాగా గడిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది చర్యలు తీసుకోవడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతర ఏర్పాట్లను ఆలయ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, సిబ్బంది శ్రీకర్, శివానందాచారి పర్యవేక్షించారు.

ఘనంగా సామూహిక వ్రతాలు

మరికల్: మండలంలోని ఎక్లాస్‌పూర్ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం భక్తులు సామూహిక సత్యానారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.


సామూహిక వ్రతాల్లో పాల్గొన్న దంపతులు